నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శనివారం 04 జనవరి 2025 : పేజీలు 8

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం

### జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైతులకు సంబంధించిన భూ సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించు కోవచ్చని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని శెట్టిగుంట నందు రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారీగా భూ సమస్య ఫిర్యాదులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా శెట్టిగుంట గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించలేక అధికారులు అలసత్వంగా ఉండడంతో ఎట్టకేలకు ప్రస్తుతం జరుగు తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా సంబంధిత రెవిన్యూ అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. మండలంలో అన్ని గ్రామాల కన్నా శెట్టిగుంట గ్రామంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని సంబంధిత రెవెన్యూ అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మెహబూబ్ చాంద్, ఆర్ఐ లక్ష్మి దేవి ,సర్వేయర్ బాలసుబ్రహ్మణ్యం, విఆర్వోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో స్తంభం బలంగా ఉండాలి

### నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్ ఆవిష్కరణలో కడప డిఎస్పి వెంకటేశ్వర్లు



సిద్ధవటం, మేజర్ న్యూస్ ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ వారి సంక్షేమమే లక్ష్యంగా పోరాడుతున్న నేటి దినపత్రిక సూర్య ఆధ్వర్యంలో వెలువడిన 2025 నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను కడప డిఎస్పి ఏ వెంకటేశ్వర్లు శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా కడప డిఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేటి దినపత్రిక సూర్య పత్రిక ద్వారా ప్రభుత్వానికి చేరవేస్తూ వారి సమస్యలను పరిష్కరించడంలో నేటి దినపత్రిక సూర్య తన ప్రాధాన్యతను కొన్ని సంవత్సరాలుగా నిలుపుకుంటూ ముందుకు వెళుతుందని తెలిపారు జిల్లా లో ఎంతోమంది నేటి దినపత్రిక సూర్యకు ఎంతోమంది పాఠకులుగా ఉన్నారని అన్నారు 2025 నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా ప్రజల్లో నేటి దినపత్రిక సూర్య మరింత ప్రచారం పొందుతుందని తెలిపారు , ప్రజల కోసం పోలీస్ శాఖ శ్రమిస్తున్న తీరును కూడా నేటి దినపత్రిక సూర్య సామాన్య ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యవంతులను చేస్తుందని తెలిపారు ఈ పత్రిక ద్వారా ఎన్నో ప్రజా సమస్యలు కూడా పరిష్కారం అవుతుండడం ఎంతో సంతోషించే విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య సిద్ధవటం రిపోర్టర్ ఎం నగేష్ పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది చేతివాటం



**ఇంటి పన్ను దరఖాస్తు కోసం 12వేలు వసూలు ...మున్సిపల్ అధికారులకు ముడుపులు చెల్లింపులు**
**మాయ మాటలు చెప్పి డబ్బులు వసూలు... సచివాలయాల్లో ఎమి జరుగుతున్నదో అర్థం కాని పరిస్థితి**
**ఉన్నతాధికారులు సచివాలయాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తులు**

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాయచోటి మున్సిపల్ పరిధిలో మాసాపేట 25, 1వ సచివాలయాల్లో అడ్మిన్ గా సాయి అనే వ్యక్తి విధులు నిర్వ హిస్తున్నారు. మాసాపేట 25వ సచివాలయం వెనుక వైపు ఉన్న మస్తాన్ అనే వ్యక్తి కొత్తగా ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఈ వ్యక్తి దగ్గరకు సచివాలయ అడ్మిన్ సాయి అనే వ్యక్తి వెళ్లి ఇంటి పన్ను కోసం దరఖాస్తులు చేసుకోవాలని అందుకు రూ.12వేలు ఖర్చు అవుతుందని చెప్పి మస్తాన్ నుంచి డబ్బులు తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా మార్కెట్ విలువ సర్టిఫికేట్ ఇస్తానని అందుకు కొంత డబ్బు తీసుకోవడం జరిగింది. కొన్ని రోజుల తర్వాత అడ్మిన్ సాయి ఇంటి యాజమాని మస్తాన్ ఇంటి పన్ను దరఖాస్తు చేసినట్లు పేపర్ ఇచ్చి మీరు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఇంటి పన్ను డబ్బులు కట్టాలని చెప్పడం జరిగింది. వెంటనే ఇంటి యాజమాని మస్తాన్ రూ.2888 పన్ను డబ్బులను సచివాలయంలో కట్టడం జరిగింది. ముందు ఇచ్చిన రూ.12 వేలు ఎందుకు తీసుకున్నావని అడిగితే పొంతన లేని సమాధానం చెప్పి తప్పించుకున్నారు. ఈ విషయమై శుక్రవారం నాడు మాసాపేట సచివాలయ అడ్మి న్ సాయిని వివరణ కోరగా తీసుకున్న డబ్బును మున్సిపల్ అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ ఆర్ ఐ కు కొంత మొత్తాన్ని మాసాపేట 25వ సచివాలయ కంప్యూటర్ ఆపరేటర్ కళ్యాణ్ చక్రవర్తికి కొంత డబ్బును ఇచ్చి మిగిలిన డబ్బును తన అవసరాల కోసం వాడుకున్నట్లు తెలిపారు. ప్రజలకు ఈ విధంగా మోసం చేస్తే ఎట్లా అని ప్రశ్నిస్తే పొంతన లేని సమాదానం చెబుతున్నారు. గతంలో కూడా ఈ సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. ఈ విధంగా సచివాలయ సిబ్బంది ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసగిస్తున్న జిల్లా ఉన్నతా ధికారులు ఎందుకు తనిఖీలు చేయడం లేదో వారికే అర్థం కావాలి. మున్సిల్ కమీషనర్ ఈ విషయంపై సమగ్ర విచారణ చెపట్టి లంచం తీసుకున్న సచివాలయ అడ్మిన్ సాయి, మున్సిపల్ ఆర్ఐ 5లో



# చెరువుల్లో జలకళ రైతులు కళకళ

**గంగమ్మకు చమర్తి జలహారతి**
**చెరువుల్లోకి పరవళ్ళు తొక్కుతున్న ప్రవాహం**
**చెయ్యేరు నుండి చెరువులకు నీటి మళ్లింపు**
**భారీ ఎత్తున కాలువలకు మరమ్మత్తులు**
**చాలా ఏళ్ల తర్వాత మన్నూరుకు చెరువుకు జలకళ**



వార్త 5లో

# సావిత్రిబాయిపూలే జన్మదినమే మహిళా ఉపాధ్యాయదినోత్సవం



సుండుపల్లె మేజర్ న్యూస్ తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆరిపుల్లా మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా పాఠశాల ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి అయిన జనవరి 3న జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 3వ తేదీన భారతదేశం సావిత్రిబాయి పూలే జయంతి అనే ప్రత్యేక దినాన్ని జరుపుకుంటుంది. ఇది ఏ పుట్టినరోజు మాత్రమే కాదు, బాలికల విద్య కోసం పోరాడి భారతదేశంలో విప్లవాన్ని రేకెత్తించిన ఒక అద్భుతమైన మహిళను స్మరించుకునే మరియు గౌరవించాల్సిన రోజు. 1831లో జన్మించిన సావిత్రీబాయికి పాఠశాలకు వెళ్లే అవకాశం ఇవ్వలేదు. ఆడపిల్లలు ముఖ్యంగా సావిత్రిబాయి వంటి నిమ్న కులాల వారు నేర్చుకోని కాలం ఇది. కానీ ప్రతి ఆడపిల్ల అయినా సరే చదవగలిగే, రాయగలిగే, తనంతట తాను నిలబడగలిగే ప్రపంచం కావాలని కలలు కన్నారు. సావిత్రీబాయి పూలే 19వ శతాబ్దంలో బ్రిటీష్ వారు భారతదేశాన్ని వలసరాజ్యం చేసినప్పుడు, స్త్రీల సమస్యలను చాలా అరుదుగా ప్రస్తావించే సమయంలో ప్రబలంగా ఉన్న లింగ పాత్రలను సవాలు చేశారు. ఆమె తన భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి 1848లో పూణేలో భారతదేశపు మొట్టమొదటి మహిళల పాఠశాలను స్థాపించారు. సావిత్రీబాయి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మరియు 17 పాఠశాలలను స్థాపించారు. సావిత్రీబాయి పూలే 19వ శతాబ్దంలో భారతదేశ సాంఘిక సంస్కరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహిళ. ఆమె గురించి కొన్ని శక్తివంతమైన వాస్తవాలు ఇక్కడ ఉన్నాయి: మహిళా విద్యలో అగ్రగామి: సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు. 1848లో, ఆమె సామాజిక నిబంధనలను ఉల్లంఘిస్తూ పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించింది. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం: ఆమె తన భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి సమాజంలో ప్రబలంగా ఉన్న కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా చురుకుగా పనిచేసింది. అణచివేత కుల వ్యవస్థను సవాలు చేసేందుకు వారు సత్యశోధక్ సమాజ్ అనే సామాజిక సంస్కరణ సంస్థను స్థాపించారు. వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించినవారు: సావిత్రీబాయి పూలే వితంతువుల హక్కుల కోసం వాదించేది. ఆమె వితంతువులను లేమి జీవితంలోకి నెట్టివేసే ప్రబలమైన ఆచారాలకు వ్యతిరేకంగా మరియు వితంతువులు పునర్వివాహం చేసుకునే హక్కు కోసం ప్రచారం చేసింది. సంఘ సంస్కర్త: సావిత్రీబాయి మరియు జ్యోతిరావు పూలే తమ జీవితాలను సంఘ సంస్కరణకు అంకితం చేశారు. వారు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు మరియు విద్య మరియు అవగాహన ద్వారా అట్టడుగు కులాల అభ్యున్నతికి కృషి చేశారు. సాహిత్య రచనలు: సావిత్రిబాయి పూలే ఆమె సామాజిక సేవతో పాటు కవయిత్రి మరియు రచయిత్రి కూడా. ఆమె మరాఠీ సాహిత్యానికి గణనీయంగా దోహదపడిన లింగం మరియు కుల వివక్ష సమస్యలను హైలైట్ చేసే శక్తివంతమైన కవితలు రాసింది. గుర్తింపు మరియు గౌరవాలు: ఆమె చేసిన సేవలకు గౌరవసూచకంగా, సావిత్రీబాయి పూలే భారతదేశంలోని ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆమె జయంతి, సావిత్రిబాయి పూలే జయంతిగా జరుపుకుంటారు, ఆమె వారసత్వం మరియు విద్య మరియు సామాజిక సమానత్వానికి చేసిన కృషిని స్మరించుకునే రోజు అని తెలియ జేశారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఖతీబు ద్దీన్,సలీం,మణికంఠ ప్రసాద్, కరీమున్నిస, శ్రీదేవీ,పద్మలత, గౌసియా బేగం మరియు విద్యార్థులు పాల్న్నారు

## గుండ్లపల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌గా అశోక్



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ క్షేత్ర సహాయకుడిగా గుండ్లపల్లికు చెందిన అశోక్ నియమితులైనట్లు ఏపీవో అంజనప్ప తెలిపారు. శుక్రవారం జిల్లా పీడి నుండి వచ్చిన నియామక పత్రం క్షేత్ర సహాయకుడు అశోక్ కు అందజేశారు. గుండ్లపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి సహకరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, సోమశేఖర్,కాలా నారాయణ, జగదీష్, జైపాల్ నాయుడు, పెద్ద వీరభద్ర, మధు, అల్లావుద్దీన్, ఐసుల కిట్ట, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగాలి

పుల్లంపేట, మేజర్ న్యూస్ అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని, బినామీల చేతిలో చిక్కుకుపోయిన భూములపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారికి న్యాయం చేయాలని వత్తలూరు పంచాయతీ ప్రజలు రెవెన్యూ సదస్సులో వినతిపత్రం అందజేశారు. దేవసముద్రం సర్వేనెంబర్ 362 లో 152 ఎకరాలు ఇందులో అసలైన లబ్ధిదారులు కాకుండా బినామీల పాసుబుక్కులో ఎక్కించుకున్నారనీ, సదరు భూములు ఎవరు అనుభవంలో లేరనీ, కావున అధికారులు నోటీసులు జారి చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించవలసినదిగా దేవసముద్రం రెవెన్యూ సదస్సు లో రైతులు కోరారు.

# దేశం కొనియాడదగ్గ సంఘసంస్కర్త సావిత్రీభాయిపూలే

### -ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్ : దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘసంస్కర్తగా సావిత్రీభాయి పూలే చేసిన సేవలు ఎనలేనివని ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు పేర్కొన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా పెండ్లిమర్రి దగ్గరలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు సావిత్రీభాయిగారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించడంతో పాటు,ఎస్టీయు కలసపాడు మండలశాఖ పక్షాన మహిళా ఉపాధ్యాయినులను శాలువాలు,బహుమతులతో సత్కరించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో రమణారెడ్డి,శేఖర్ బాబు మాట్లాడుతూ,మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీభాయి చేసిన సేవలకు గుర్తుగా ఆమె పుట్టిన రోజున జాతీయమహిళా ఉపాధ్యాయదినోత్సవం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అంతులేని వివక్షలను ఎదుర్కొంటూ ఆడపిల్లల చదు వుల కోసం పోరాడిన మహానుభావురాలు, మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల ఆడపిల్లల చదువుల కోసం ఆమె చేసిన కృషి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అన్నారు. అలాంటి సావిత్రీభాయిగారిని నేటి బాలికలు,మహిళాలోకం స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవకు సమయం కేటాయించాలన్నారు. మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి. ప్రసాద్ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికోసం అహర్నిశలు కృషిచేస్తున్న కెజిబివి సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం అన్యాయమన్నారు. విద్యాపరంగా కెజిబివిలు మంచి ఫలితాలు కనబరుస్తు న్నాయ న్నారు. కానీ ఎస్వోలు, సిఆర్టీలు, పిజిటీలు చాలీచాలని జీతాలతో ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ప్రభుత్వం వెంటనే వారికి ఉద్యోగభద్రత కల్పించి, ఎంటిఎస్ వర్తింప జేయాలన్నారు.మహిళా వార్డన్‌ను నియమించాలని,నైట్ వాచ్ మెన్‌లను ఏర్పాటు చేయాలని, కాస్మొటిక్ ఛార్జీలు,భోజన ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టీయు సీనియర్ నాయకుడు కస్తూరి శ్రీనివాసులు,స్పెషల్ ఆఫీసర్ రెడ్డి జ్యోతి ,కెజిబివి కమిటీ జిల్లా కన్వీనర్ బేబిసరోజ, సీఆర్టీలు, పీజీటీలు, బోధనేతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య సంస్థలో యుఆర్ఐ ఏపీ చాప్టర్ క్లస్టర్ మీటింగ్

### హాజరైన దక్షణ భారత సమన్వయకర్త డాక్టర్ అబ్రహం కరికం




మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : యునైటెడ్ రిలీజీయన్స్ ఇనిషియేటివ్స్ (యుఆర్ఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ క్లస్టర్ మీటింగ్ శుక్రవారం స్థానిక చైతన్య సర్వీస్ సొసైటీ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షణ భారత సమన్వయకర్త డాక్టర్ అబ్రహం కరికం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హింస చెలరేగి పోతోం దని, దేశాల మధ్య ప్రజల మధ్య వైషమ్యాలు నానాటికి పెరిగి పోతోందని, దీన్ని నివారించడానికి అహింస, శాంతి కాముకత మంచి మార్గాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త వి.యస్.రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శాంతి కొరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని,బాల్యంనుండే శాంతి పట్ల అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామని హింసా నివారణ అంశాన్ని పాఠ్య పుస్తకాల లో చేర్చాలని కోరుతున్నామన్నారు.చైతన్య సంస్థ అధ్యక్షులు ఎం.పి.ఆనందన్ మాట్లాడుతూ ఈ అద్భుత కార్యక్రమాన్ని తమ సంస్థలో నిర్వ హించడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వై.యస్. మునిరత్నం, వన్ బిలియన్ యూత్ ఫార్ పీస్ కో-ఆర్డినేటర్ హనుమంతప్ప, బ్రెయిన్ యోగ శ్రీనివాస్,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ కవితరాణి,అడ్మిన్ డైరెక్టర్ బాబు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ చరణ్,ట్రెజరర్ గిరిజమ్మాల్, రుద్రశేఖర్ రెడ్డి, చిట్టిబాబు, ఫరీదా, మోహన్, శోభారాణి, ప్రసాద్, బి.సుభద్ర పలువురు స్వచ్ఛంద సంస్థల పతినిధులు పాల్గొన్నారు.

# దేవాలయాల రక్షణకై జనవరి 5న హైందవ శంఖారావ సభ

## - సనాతనధర్మం కోసం హిందువులు భారీగా తరలిరావాలి
## - వి.హెచ్.పి యస్ జిల్లా అధ్యక్షులు జి.రామ్మోహన్ పిలుపు




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : దేవాలయాల రక్షణ కోసం ఈ నెల 5వ తేదిన జరిగే హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయాలని విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు జి.రామ్మోహన్ పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ భారత దేశంలో హిందు చైతన్యానికి హైందవ శంఖారావం బహిరంగ సభ ద్వారా శ్రీకారం చుట్టడం జరుగుతోందని పేర్కొన్నారు.ఆలయాల పరిరక్షణ,సనాతన ధర్మం కోసం దేశ వ్యాప్తంగా వున్న హిందువుల ధర్మ పరిరక్షణ కోసం జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ప్రతి హిందువు బాధ్యతగా హైందవ శంఖారావానికి తరలివచ్చి చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా 5వ తేది ఛలో విజయవాడ,గన్నవరం విమానాశ్రమం వద్ద కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ వద్ద జరిగే కార్యక్రమానికి మదనపల్లి నుండి బస్సులు,కార్లు,రైళ్ల నుండి వందలాదిగా తరలి వెళ్లడం జరుగుతొందని పేర్కొన్నారు.హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి,రక్షణ మరియు సంరక్షణ కోసం జరుగుతున్న కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహా కార్యదర్శి ఇ.నాగ ప్రసాద్ నాయుడు,బజరంగదళ్ ప్రముఖ జె.రెడ్డెప్ప,సబ్ ప్రముఖ్ గాంధీ,వి.హెచ్.పి జిల్లా కార్యదర్శి సురేష్ బాబు,జిల్లా కోశాధికారి రాంమూర్తి,హేమనాద్,సహా కార్యదర్శి వెంకటరమణా రెడ్డి లు పాల్గొన్నారు.

# నేడు, రేపు బలిజ, కాపుల జాతీయస్థాయి గ్లోబల్ బిజినెస్ మీట్

### బలిజ కాపు వెల్ఫేర్ కోఆర్డినేటర్ చలమాల మురళి



నందలూరు మేజర్ న్యూస్: అమెరికాలోని ప్రముఖ ఆప్త క్యాటలిస్ట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో జనవరి 4, 5 తేదీలలో హైదరాబాదు హైటెక్ సిటీలోని హైటెక్స్ హాల్ నెంబర్ నాలుగు లో బలిజ కాపు కులాలకు సంబంధించి జాతీయస్థాయి గ్లోబల్ బిజినెస్ మీట్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఉమ్మడి కడప జిల్లా బలిజ, కాపు వెల్ఫేర్ కోఆర్డినేటర్ చాలమాల మురళీకృష్ణలు తెలిపారు. సుమారు సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ముఖ్యమంత్రిలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి తో పాటు పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి,ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగంలో ఉన్నటువంటి పలు రంగాలకు చెందిన 3000 మంది బలిజ,కాపు ఎండిలతోపాటు పెద్ద పెద్ద బిజినెస్ మెన్లు వ్యాపారస్తులు హాజరుఅవుతున్నారని వారు వివరించారు. కావున ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని బలిజ కాపు కులాలకు చెందిన ఐటీ రంగంలోని పలు రకాల కంపెనీలకు చెందిన ఎండిలు పెద్దపెద్ద వ్యాపారస్తులు ఈ సమావేశానికి హాజరయ్యేందుకు వారి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంపై ఇప్పటికే రాయలసీమ, తెలంగాణ ,కోస్తా జిల్లాలలో ఆప్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి ఆ ప్రాంతంలోని బలిజ, కాపు సంఘ నాయకులను వ్యాపారస్తులను ప్రముఖులను ఆహ్వానించి అవగాహన కల్పించామని చెప్పారు. ఈరోజు ఈ సమావేశంపై హైదరాబాదు లోని పద్మరాగ కళ్యాణమస్తు హాలులో డాక్టర్ యార్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించామని ఈ కార్యక్రమానికి ఆప్త బ్ ప్రెసిడెంట్ ముద్రగడ త్రినాథ్, జనసేన ఐటీ వింగ్ చైర్మన్ మిరియాల శ్రీనివాస్, గోల్డెన్ టెంపుల్ విఆర్ఓ పురుషోత్తం నాయుడు లు హాజరై ఆప్తా సంస్థ 16 సంవత్సరాల గా చేస్తున్న సేవా కార్యక్రమాలపై విపులంగా వివరించి అవగాహన కల్పించారని తెలిపారు.

# రమణయ్య కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



చిన్నమండెం మేజర్ న్యూస్ మండలంలోని దేవగుడిపల్లి గ్రామ పంచాయతీలో గల కురవపల్లికి చెందిన మంచూరి రమణయ్య 55 సంవత్సరాల వయసు గల అతను శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఇంటి యజమాని మృతి చెందడంతో సానా బాధాకరంగా లోన య్యారు. పంచూరి రమణయ్య మృతదేహాన్ని రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ్ముడు మండపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఉదయం కురవపల్లి గ్రామానికి వచ్చి రమణయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి రామసించారు అనసూయ రమణయ్యకు భార్య నాగమల్లమ్మ వీళ్ళకు కుమారుడు, కుమార్తె ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఏపీ ఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరణ



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు రాజంపేట తాలుకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను సబ్ కలెక్టర్ వైకోం నదియాదేవి 2025 క్యాలెండర్ ఆవిష్కరింప చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపేట తాలుక అధ్యక్షులు ఎస్ వి రమణ, కార్యదర్శి .చంద్రశేఖర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ శివారెడ్డి మరియు ట్రెజరర్ వరదయ్య, ఉపాధ్యక్షులు రామాంజులు, కిరణ్, హరిప్రసాద్ బాబు కార్యవర్గ సభ్యులు వెంకటేష్, మురళి మోహన్ రావు, హరిప్రసాద్, వెంకటేశ్వర్లు శ్రీదేవి ఉమన్ వింగ్ నాయకురాలు పాల్గొనడం జరిగింది.

# మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ, తల్లికి వందనం పై లేదు

### వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం నాయకుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి



నందలూరు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ, తల్లికి వందనం పథకంపై లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా యువజన విభాగం నాయకుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి విమర్శించారు.. నందలూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గురువారం క్యాబినెట్ భేటీ జరగడంతో, సంక్రాంతి పండుగకు తల్లికి వందనం పథకం ప్రకటిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశగా ఎదురు చూశారు కానీ ఆ పథకం పేరు కూడా క్యాబినెట్ భేటీలో ప్రస్తావించకపోవడం శోచనీయ మన్నారు.. మద్యం మద్యం అని జపం చేస్తున్నారే తప్ప ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎందుకు అమలు చేయలేకపోతున్నారు అని ఆయన ప్రశ్నించారు... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మళ్లీ మోసం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భారీ స్కెచ్ వేస్తున్నారని ఆయన ఆరోపించారు.. అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను ఎన్నికలలో తప్పు దోవ పట్టించారని ఆయన అన్నారు.. సంక్రాంతి పండుగకు తల్లికి వందనం పథకం అమలవుతుందని ఎంతో ఆశగా ఎదురుచూసిన మహిళా తల్లులకు పంగనామం పెట్టి, మోసం చేసింది ఈ కూటమి ప్రభుత్వం అని ఆయన వాపో యారు... ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో పూర్తిగా అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడు తూనే ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పూర్తిగా క్షీణించాయని ఆయన తెలపడం జరిగింది.:

# నిరుద్యోగులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం


## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్




రాయచోటి టౌన్, మేజర్ న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య ఏరియా సమావేశం రాయచోటిలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, సీపీఐ ఏరియా కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు ముఖ్య అతిదులుగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల నిరుద్యోగుల సంఖ్య నానాటికీ పెరిగిపోతు న్నదని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయన్నారు. ముఖ్యంగా మూడో సారి అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం యువతను భావోద్వేగాలతో రెచ్చగొట్టి అశాంతి పరిస్థితులను సృష్టించడం తప్ప, దేశంలోని యువతకు కావాల్సిన ఏ ఒక్క ప్రయోజనకరమైన విధానాలను తీసుకురాక పొగా,నిరుద్యోగాన్ని నానాటికీ పెంచి పోషిస్తూ కార్పొరేట్ కంపెనీలకు తక్కువ వేతనానికే పనిచేయించుకొనే అవకాశాన్ని కల్పిస్తోంది అని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ ని ఇంకా పెంచుకొంటూ పోతూ వుందే తప్ప, త్వరిత గతిన డీఎస్సీ ని నిర్వహించి, ఏప్రిల్, మే లోగా ఉద్యోగ నియామకాలను పూర్తిచేసి రానున్న కొత్త అకడమిక్ కు నూతన ఉపాధ్యాయులను పాఠశాలలకు పంపే ఏర్పాట్లు ఏ మాత్రం చేయడం కనిపించడం లేదన్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాకు ఏ పరిశ్రమలూ, ఏ ప్రాజెక్టులను ఏర్పాటు చేయకుండా అటు నిరుద్యోగులను, ఇటు రైతాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుండడం చాలా బాధాకరం అని అన్నారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నెలకు 10 వేల రూపాయల గౌరవేతనం ఇవ్వాలని , వారు దాదాపు నాలుగు నెలల నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోక పోవడం చాలా దారుణమని వారు ఆవదన వ్యక్తం చేశారు.


# హామీలు అమలుపరచడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## - తల్లికి వందనం పేరిట విద్యార్థులకు పంగనామం
## - మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : హామీలు అమలుపరచడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని,తల్లికి వందనం పథకానికి కూటమి సర్కార్ ఈ విద్యాసంవత్సరానికి మంగళం పాడేసిందని,నూతన సంవత్సరంలో సిఎం చంద్రబాబునాయుడు కేబినెట్ 80 లక్షల మంది విద్యార్థుల తల్లులకు షాక్ ఇచ్చిందని మదనపల్లె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు.శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వచ్చే ఏడాది ఆలోచిద్దామంటూ కేబినెట్ చేతులు దులుపుకోవడం బాధాకరమైన విషయమన్నారు.ఈ ఏడాది తల్లికి వందనం లేనట్టేనని తేలిపోయిందని,అధికారంలోకి రాగానే పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తామని ఎన్నికల్లో చంద్రబాబు,పవన్ కల్యాణ్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందేనన్నారు.విద్యా సంవత్సరం ముగిసిపోతున్నా తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేయలేదని,తల్లికి వందనం పథకం అమలపై కేబినెట్ నిర్ణయం తీసుకోలేదని,ఏపీలో 80 లక్షల మందికి 15 వేలు చొప్పున తల్లికి వందనం ఇస్తామంటూ హామీ ఇవ్వగా,ఈ ఏడాది తల్లికి వందనం ఎగనామం పెట్టేయాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రజలను మోసం చేయడమన్నారు.అదేవిధంగా 6 నెలలు అయిన 6 గ్యారెంటీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని దుయ్యాబట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్ల ప్రతి నెల సంక్షేమ క్యాలెండర్ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 24 వేల టీచర్ పోస్టులు అందిస్తామని ప్రకటించి నిరుద్యోగులలో ఆశలు రేపి ఇప్పటి వరకు డిఎస్సీ ప్రకటించక పోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైన డిఎస్సీ ప్రకటించి టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా మదనపల్లి పట్టణంలో రద్దీగా ఉండే సబ్ రిజిస్టర్ కార్యాలయం,తహసీల్దార్ కార్యాలయం వద్ద మరుగుదొడ్లు నిర్మించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# మిట్స్ అశ్వ-2025 వెబ్ సైట్,ప్రమోషనల్ పోస్టర్ ఆవిష్కరణ



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు అశ్వ 2025 - జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ వెబ్ సైట్ ను మరియు ప్రమోషనల్ పోస్టరును కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ ఆవిష్కరించారు. ప్రతి ఏటా కళాశాలలో నిర్వహించే ఈ ఫెస్ట్ లో విద్యార్థులకు వివిధ పోటీలను టెక్నికల్,కల్చరల్ మరియు స్పోర్ట్స్ విభాగాలలో నిర్వహిస్తామని,2025 ఫిబ్రవరి 21 మరియు 22వ తేదీలలో రెండు రోజులపాటు ఈ పోటీలను నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఇందులో జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్,డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చుని, వివరాలు కళాశాలఅశ్వవెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.అశ్వ2కె.ఇన్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.మిట్స్.ఎసి.ఇన్ నందు పొందుపరిచామని ఆయన అన్నారు.ఈ వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ వివరాలు మరియు పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని,ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని,ఈసారి కూడా సినీ నేపథ్య గాయకులు మరియు తారలు పాల్గొంటారని ఆయన అన్నారు.ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల అశ్వ - 2025 కన్వీనర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కమాల్ బాషా,కో -కన్వీనర్ ప్రదీప్ కుమార్ స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ జగన్ మోహన్ రెడ్డి,సుశాంత్,పవన్,వంశీధర్ రెడ్డి,హారిక మరియు హర్షితలు పాల్గొన్నారు.

# భాగ్యలక్ష్మికి సావిత్రి బాయి పూలే స్మారక పురస్కారం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణం సమీపంలోని అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకుంటూ మదనపల్లి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో జరిగిన సావిత్రి బాయ్ పూలే స్మారక పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఇందులో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా లోకానికి విద్యా దారిని చూపిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున స్మారక పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ సత్తా చాటాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మికి పట్టణంలోని ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు పాల్గొన్నారు.

# నిత్యావసరాలు సకాలంలో పంపిణీ చేయండి

## ఎన్ఫోర్స్మెంట్ డిటి భువనేశ్వరి



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ మండలంలోని మారుమూల గ్రామాలలో ఇంటింటికి సకాలంలో బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఎన్ఫోర్స్మెంట్ భువనేశ్వరి సూచించారు. శుక్రవారం ఆమె తంబళ్లపల్లెకు సమీపంలోని మూడవ మెంబర్ స్టోర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నిత్యవసర సరుకులు పంపిణీ రికార్డులు, తూకాలు, లబ్ధిదారుల పంపిణీ పై ఆరా తీశారు. లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాప్ లబ్ధిదారులు సంక్రాంతి కానుక పంపిణీ చేయాలని దీంతోపాటు లబ్ధిదారులకు కేటాయించిన షాపుల్లోనే సరుకులు తీసుకునేలా సూచించాలని, పామాయిల్, గోధుమ పిండి, తదితర సరుకులు పంపిణీ చేయాలని కోరారు. నిత్యావసర సరుకులు పండుగకు ముందే లబ్ధిదారులకు పంపిణీ చేసేలా స్టోర్ డీలర్లు ఎండిఎం నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. ఆమె వెంట వీఆర్ఏ హరి, డీలర్ సుజాత, ఎండిఎం నిర్వాహకుడు బాలాజీ లబ్ధిదారులు ఉన్నారు.

# ప్రజల్లో న్యాయవిజ్ఞానం పెరిగేలా ఐఏఎల్ కృషి చేయాలి

## ఐఏఎల్‌డైరీ ఆవిష్కరణ సమావేశంలో జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి పిలుపు



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : ప్రజలందరిలో న్యాయవ్యవస్థ పట్ల రాజ్యాంగం, చట్టాల పట్ల పరిజ్ఞానం పెరిగేటట్లుగా భారత న్యాయ వాదుల సంఘం కృషి చేయాలని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఐఏఎల్ 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి పాల్గొన్నారు. ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం న్యాయ విజ్ఞాన సదస్సులు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని అయినప్పటికీ ప్రజల్లో చట్టాల పట్ల, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కుల పట్ల మరింతగా విజ్ఞానం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఐఏఎల్ లాంటి సంస్థలు ముందుకు వచ్చి ప్రజల్లో న్యాయ పరిజ్ఞానాన్ని పెంచాలని ఆయన అన్నారు.

**వచ్చే వారం నుంచి చైతన్య సదస్సులు**

అన్ని కుల మతాల పవిత్ర గ్రంథం అయిన భారత రాజ్యాంగం గురించి అదేవిధంగా చట్టాల గురించి ప్రజలందరికీ వివరించడానికి భారత న్యాయవాదుల సంఘం వచ్చే వారం నుండి చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నట్లు భారత న్యాయ వాదుల సంఘం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద్ కుమార్, రెడ్డయ్య అన్నారు. చైతన్య సదస్సులు నిర్వహించడానికి న్యాయవాదుల సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి రెడ్డయ్య డి నాగముని పిపి జగన్మోహన్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# మాజీ సీఎంకు ఘనస్వాగతం పలికిన భువనేశ్వరి సత్య





మదనపల్లె : మదనపల్లి పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్య మంత్రి, బిజెపి జాతీయ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి నీరుగుట్టు వారిపల్లికి చెందిన భువనేశ్వరి సత్య ఘనస్వాగతం పలికి తన నివాసానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అద్భుత పాలన అందించి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకమైన పాత్ర పోషిస్తున్నారన్నారు.ఆయన అనుభవం ఏపీ,దేశ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు.ఇందులో భాగంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,భువనేశ్వరి సత్య కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం వారి ఆధిత్యాన్ని స్వీకరించారు. ఇందులో భాగంగా మాజీ సీఎంను భువనేశ్వరి సత్య కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో బర్నేపల్లె రవికుమార్,జర్మన్ రాజు, ఓసూరి కిరణ్‌కుమార్, కోసూరి భవాని, వెంకటేష్, రామిశెట్టి ఆంజనేయులు, శ్రీకాంత్, గోకుల్, మోడెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి అభినందనలు తెలిపిన చెరుకూరి రవి



కలసపాడు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును మర్యాద పూర్వకంగా రాష్ట్ర రాజధాని అమరావతి లోని సచివాలయం నందు సీఎమ్ ఛాంబర్లో బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెరుకూరి రవి నాయుడు. బద్వేల్ నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నూతన సంవత్సరపు శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాయలసీమలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం బద్వేల్ అని, బద్వేల్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిం చాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగింది. బద్వేలునియోజకవర్గ, ప్రజల సమస్యల గురించి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం సమర్పించినట్లు తెలియచేసారు. ముఖ్యమంత్రి కూడా శ్రద్ధగా విని, అన్ని వివరాలు అడిగి తెలుసుకుని , పూర్తిస్థాయిలో బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పడం జరిగింది అని చెరుకూరి రవి తెలియజేశారు.

## 20వేల మొక్కలతో నర్సరీ ఏర్పాటు

### సిద్దవటం రేంజర్ బి.కళావతి



సిద్ధవటం మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కడప డిఎఫ్ఓ సూచనలతో సిద్దవటం రేంజ్ లో 20 వేల మొక్కలతో నర్సరీ ఏర్పాటు చేస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్ధవటం అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ వాతావరణం కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు పెంచే కార్యక్రమం చేపడుతున్నామని పెంచిన మొక్కలను ప్రజలకు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ పొలాల్లోనూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలన్నారు. మరి కొన్ని మొక్కలను అటవీ ప్రాంతంలో నాటడం జరుగుతుందన్నారు. సిద్ధవటం రేంజ్‌లో పచ్చని వాతా వరణాన్ని పెంపొందించేలా అందరి కృషి సహకారం అవసరమన్నారు. మొక్కలను పెంచడం వల్ల సకాలంలో, సమృద్ధిగా వర్షాలు పడతాయని చెట్లు పచ్చగా ఉంటాయని ఆమె తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిడిఓ

లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి రెడ్డయ్య జేఈ సుబ్రహ్మణ్యం ఈసీ వెంకటపతి సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజల్లో దూసుకు వెళుతుందని నీతికి నిజాయితీకి పెట్టిందే పేరని వారన్నారు ఈ కార్యక్రమంలో సేలం సుబ్రహ్మణ్యం మండల విలేఖరి వి వి కే రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల్లో జలకళ ... రైతులు కళకళ

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ రాజంపేట నియోజకవర్గంలో చెరువుల్లో నీరు చేరి జలకల కనిపిస్తుంటే రైతుల ముఖాలు కళకళలాడుతున్నాయి. శుక్రవారం రాజంపేట నియోజవర్గంలోని పలు చెరువులో నీరు చేరుతుండడంతో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆనందం వ్యక్తం చేస్తూ చెరువులను పరిశీలించి నీటి ప్రవాహాన్ని ప్రత్యక్షంగా వీక్షించి,గంగమ్మకు జల హారతిని ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి చేసే ప్రభుత్వం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారని, ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షానికి చెయ్యేరు లో ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని చెరువులను నింపేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా కాలువలకు మరమ్మతులు చేసి, భారీ ఎత్తున నిధులు ఖర్చుపెట్టి చెరువులకు జలకళ తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని, అందులోని ఫలితమే ప్రస్తుతం పలు చెరువులు నీటితో కళకళలాడుతున్నాయని ఆయన తెలియజేశారు. మంచి చేసే ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రకృతి కూడా సహకరిస్తుంది అనడానికి ప్రస్తుతం చెరువుల్లో చేరుతున్న నీరే నిదర్శనం అని ఆయన తెలియజేశారు. చెరువుల భద్రతకు, పటిష్టతకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ, ప్రతి రైతుకు నీరు అందించేలా ప్రతి చెరువును నీటితో నింపుతామని ఆయన తెలియజేశారు. ఇప్పటికే చాలా చెరువులు నీటితో కలకలాడుతున్నాయని, భవిష్యత్తులో కూడా కాలువలకు మరమ్మతులు చేసి, చెరువు కట్టలను పటిష్టం చేసి ప్రతి రైతుకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. గత పాలకులు చెరువు కట్టలను కాలువలను నిర్లక్ష్యం చేయడంతో చెయ్యేరు నుండి ప్రవహిస్తుండే నీరు వృధాగా పోయేదని, అలా కాకుండా కూటమి ప్రభుత్వం ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని ప్రజా సంక్షేమం కోసం, ప్రజా అవసరాల కోసం వినియోగించడం జరుగుతుందని, మన ప్రాంతంలో వర్షపాతం నమోదు కాకున్నా, ఎగువన కురుస్తున్న వర్షాలకు వస్తున్న నీటిని నిలువ చేసుకునేందుకు ప్రభుత్వ నిధులతో పెద్ద ఎత్తున చెరువులకు నీరు అందించేందుకు ఖర్చు చేస్తున్నామని, గత 25 సంవత్సరాలుగా నీరులేని మన్నూరు చెరువులో నేడు నీరు చేరుతూ ఉండడం చూస్తుంటే ఇది మంచి పరిపాలన అని సగౌరవంగా చెప్పుకునే అవకాశం లభించినందుకు చాలా ఆనందంగా ఉందని, అలాగే ప్రతి చెరువును నీటితో నింపి చెరువులు ఉండాల్సింది ఆక్రమంతో కాదు స్వచ్ఛమైన నీటితో అని నిరూపిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు. రాజంపేట పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేవూరు వేణుగోపాల్. మైనార్టీ నాయకులు గుల్జార్ భాష. రామ్మోహన్ రాజు. తులసి నాగేంద్ర. ఆనంద్. ఎస్సీ నాయకులు రామ్మోహన్ పలువురు టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అధికారులు గుంతలు పూడ్చండి, ప్రయాణికులు ఆవేదన

రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ కడప చెన్నై రహదారిలో ఓబులవారిపల్లె రోడ్డులో గుంతలు పూడ్చి బాగు చేస్తారా, గుంతలలో పడి మరణించిన తరువాత గుంతలోకి పంపుతారా అని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు.కడప చెన్నై జాతీయ రహదారిలో రాజంపేట నుంచి రోడ్డు మార్గంలో అలాగే రైల్వే కోడూరు మండలం శెట్టి గుంట నుండి రేణిగుంట వరకు గుంతలు పూడ్చేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని ప్రయాణికులు, ఆవేదనకు గురై, ప్రమాదాలుకు గురౌతున్నారు.తొలుత చిన్న చిన్న గుంతలుగా ఏర్పడి, పెద్ద పెద్ద గుంతలుగా తయారైన నాయిని ప్రయాణికులు వాపోతున్నారు.



# దేవాలయ రక్షణ కోసమే హైందవశక్తి శంఖారావం

కలికిరి మేజర్ న్యూస్: దేవాలయాల రక్షణ కోసం విజయవాడలో 5వతేదీ హైందవ శంఖారావాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందు పరిషత్ రాష్ట్ర సామాజిక సామ్యరస్యత కన్వీనర్ చింతపర్తి మహేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప స్వామి గుడి నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం హిందువులు బాధ్యతగా తరలి వచ్చి ఈనెల 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయాలని అన్నారు. భారతదేశంలో హిందూ చైతన్యానికి, హైందవ శంఖారావం బహిరంగ సభ ద్వారా ఆలయాల పరిరక్షణ సనాతన ధర్మం కోసం దేశవ్యాప్తంగా ఉన్న హిందువుల ధర్మ పరిరక్షణ కోసం జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. ప్రతి హిందువు బాధ్యతగా హైందవ శంఖారావానికి తరలివచ్చి చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఐదవ తేదీ చలో విజయవాడ గన్నవరం విమానాశ్రయం వద్ద కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ వద్ద జరిగే కార్యక్రమానికి కలికిరి నుండి బస్సులు,కార్లు, రైళ్ల నుండి వందలాదిగా హిందువులు తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి రక్షణ మరియు సంరక్షణ కోసం జరుగుతున్న కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోరక్ష ప్రముఖ హరినాధ ప్రతాప్ రాజు, లక్ష్మీ,పాలేటయ్య, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బంది చేతివాటం

(మొదటి పేజీ తరువాయి)

25వ వార్డు సచివాలయ కంప్యూటర్ ఆపరేటర్ చక్రవర్తిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**3వ వార్డు ఎఎన్ఎం సస్పెండ్ సంఘటన మరవకముందే మరోక సంఘటన...**

అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు ఎఎన్ఎం గత నెల 31వ తేదీన పించన్ల పం పిణీలో లబ్దిదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఈ సంఘటన మరవక ముందు మరోక సంఘటన వెలుగు లోకి వచ్చింది. 1వ వార్డు సచివాలయ అడ్మిన్ సాయి ఇంటి పన్ను కోసం దరఖాస్తు చేసి ఇస్తానని చెప్పి మాసాపేటకు చెందిన మస్తాన్ అనే వ్యక్తి నుంచి రూ.12వే లు వసూలు చేశారు. ఈ అక్రమ వసూళ్లపై సాయిని వివరణ కోరగా నేను మున్సిపల్ అధికారులకు డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సంఘటనపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు రుజువు అయితే కఠిన చర్యలు.. మునిసిపల్ కమిషనర్ వాసు బాబు**

మున్సిపల్ పరిధిలోని మాసాపేట 25,1వ సచివాలయాల్లో అడ్మిన్ గా పనిచేస్తున్న సాయి అక్రమంగా డబ్బులు వసూలు చేశారని విషయమై మున్సిపల్ కమిషనర్ వాసు బాబును వివరణ కోరగా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు రుజువు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంఘటనపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేయడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే ఎలాంటి వారిపైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఆర్ ఐ ని వివరణ కోరగా నేను అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు రుజువు ఏంటి అని మీడియాకు ముఖం చాటేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి

## లివిన్ డయోగ్నస్టిక్ ఎండి వివేక్ రెడ్డి



వీరబల్లి, మేజర్ న్యూస్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కల్గిస్తాయని కడపకు చెందిన లివిన్ డయోగ్నస్టిక్ ఎండి గాలివీటి వివేకానంద రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గాలివీటి రామకృష్ణా రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని తెలిపారు. విఆర్డియెస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు యువకులు మండల స్థాయికి పరిమితం కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయికి రానించాలని కోరారు.క్రీడారంగంలో యువత రానించడానికి వివేకానంద రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని క్రీడల్లో గెలుపొందిన టీమ్ జట్టుకు 50000రూపాయలు మరియు కప్, ద్వితీయ బహుమతిగా 30000రూపాయలు, కప్ పెద్దమొత్తంలో అందచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రఘురామయ్య,భాస్కర్, రాజు, హరి హోరాదులదేవస్థానం కమిటీ సభ్యులు మల్లికార్జున, వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వత్తలూరు పంచాయతీ నాలుగు భాగాలుగా విభజించండి



పుల్లంపేట, మేజర్న్యూస్ పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీని నాలుగు భాగాలుగా విభజిస్తే అందరికీ మేలు జరుగుతుందని, అభివృద్ధి కూడా జరుగుతుందని వత్తలూరు పంచాయతీ ప్రజలు శుక్రవారం రెవెన్యూ సదస్సులో అధికారులకు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు వత్తలూరు పంచాయతీలో నాలుగువేలకు పైగా ఓట్లు ఉన్నాయని, ఇంత పెద్ద పంచాయతీని నాలుగు భాగాలుగా విభజించి వత్తలూరు, మల్లెం వారి పల్లి, తిరుమలయ్య గారి పల్లి, దేవసముద్రం పంచాయతీలుగా విభజిస్తే అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని, భారీగా ఓట్లు ఉన్న పంచాయతీని నాలుగు భాగాలుగా విభజించడం వలన సమస్యల పరిష్కారానికి కూడా ఎక్కువ ఆస్కారం ఉంటుందని వారు తెలియజేశారు. అధికారులు స్పందించి వత్తలూరు పంచాయతీని నాలుగు భాగాలుగా విభజించాలని వారు కోరారు.

## జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి కేంద్రంలోని విద్య కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకున్నారు ఈ సందర్భంగా ఎంఈఓ చక్రా నాయక్ వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ. 1831 జనవరి మూడో తారీఖున మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించింది. 18 40 లో జ్యోతిరావు పూలే తో వివాహం జరిగింది. ఆ తరువాత 1848లో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. మొట్టమొదటిగా భారత దేశంలో మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రపుటల్లో నిలిచిపోయింది వారన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్ కంప్యూటర్ ఆపరేటర్ మల్లికార్జున ఎం ఐ ఎస్ రామాంజులు అకౌంటెంట్ బాబా ఫక్రుద్దీన్ మరియు సిఆర్ఎంటి లు చంద్రకళ సుహాసిని రామ్మోహన పాల్గొన్నారు.

## చిట్వేలిలో సావిత్రిబాయి పూలే జయంతి




చిట్వేలి మేజర్న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం భారతదేశంలోనే మహిళా విద్యకు మార్గదర్శకురాలు దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయు రాలిగా మహిళలు మరియు అట్టడుగు కులాల కోసం పనిచేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే అని సిడిపిఓ నిర్మల జ్యోతి తెలియజేశారు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు బ్రిటిష్ పాలనలో భారతదేశంలో మహిళల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శం. ఆమె జయంతి రోజున జాతీయ మహిళా ఉపాధ్యా య దినోత్సవంగా జరుపుకోవడం ఆమెకు మనంఇస్తున్న ఘనమైన నివాళులు అని తెలిపారు జ్యోతిరావు పూలే తో కలిసి గర్భిణీ అత్యాచార బాధితుల కోసం బల్హత్య ప్రతి బంధన్ గృహ అనే సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించిరాని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ వసుంధరమ్మ సురేఖ రాణి అంగ న్వాడీ టీచర్ సుధామణి పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు



వాల్మీకిపురం,మేజర్ న్యూస్ : భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వాల్మీకిపురం మైనారిటీ బాలికల గురుకుల కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య అని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1 పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని కులవ్యవస్థకు,పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల,అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారన్నారు.ఆధునిక భారత చరిత్రలో ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమా మంజుల, అధ్యాపకులు లోకనాథం, ఖాజాబీ, బాబాజాన్, హుస్సేన్, రెడ్డెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

కలికిరి మేజర్ న్యూస్ :కలికిరి మండలం ఆదిస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ నందు శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని జాతీయ మహిళ విమోచన దినంగా జరుపుకుంటామని అన్నారు. ఆమెతొలి మహిళా ఉపాధ్యాయురాలు. ఆమెకు తొమ్మిదో ఏట వివాహం జరిగిన దృష్ట్యా, ఈమె బాల్యవివాహాలకు, నిరక్షరాస్యతకు, మూఢనమ్మకాలకు, జాతి వివక్షకు, స్త్రీ హక్కులకొరకు నిరంతర పోరాటం సల్పింది. కష్టపడి అభివృద్ధి సాధించే వారికి ఈమె జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. సావిత్రిబాయి పూలే మహిళల జీవితాలకి ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలోఇండియన్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల్లో చైతన్యం నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీచందు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ భాషా పాల్గొన్నారు.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మదనపల్లి డివిజన్ పరిధిలో వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రజాసేవలో పునరింకృతం అవుతున్న మహిళ లను సేవా పురస్కార్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. డీఎస్పీ దర్బార్ కొండయ్య నాయుడు,మున్సిపల్ కమిషనర్ ప్రమీల,వాయల్పాడు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి,విజయభారతి విద్యా సంస్థల అధినేత డాక్టర్ సేతులు మాట్లాడుతూ మహిళలు విద్యార్థి దశ నుండి చదువుల్లో రాణించి ఉన్నత పదవులను పొంది అన్ని రంగాలలో ప్రతిభను కనపరచాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి,వెలుగు సంస్థ భాగ్యలక్ష్మి,చైతన్య అనాధ బాలల పునరావాస కేంద్రం కవిత రాణి,డాక్టర్ రాధిక,డాక్టర్ అనురాధ,మహిళా ఎస్సై రమాదేవి,జెసిబి వేణు,సురేందర్ రెడ్డి,బీసీ నాయకులు బెల్లెరెడ్డి ప్రసాద్,ముసలికుంట నాగయ్య,బాలామాలి శేఖర్,రఘుపతి నాయుడు, రాజేష్, షంషీర్, వేదం గురునాథ్ యాదవ్,జివి నాయుడు, నాగమణి,విజయమ్మ,పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,విద్యార్థులు,పాల్గొన్నారు.

## మహిళా విద్యకు ధృవతార సావిత్రిభాయి పూలే

**- రాష్ట్ర తెదేపా కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : భారతదేశ మహిళా విద్యకు ధృవతార సావిత్రిభాయి పూలే అని రాష్ట్ర తెదేపా కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం. ఫర్వీన్ తాజ్ పేర్కొన్నారు.పట్టణంలోని పోకనాటి వీధి నందు శుక్రవారం జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి,జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ దళిత,బహుజన స్త్రీ జనోద్ధరణకు,మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ మహిళ జ్యోతిరావు పూలే సతీమణి అని భర్త ఆశయాలకు అనుగుణంగా సావిత్రిబాయి పూలే నడుచుకొని ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన యువమోర్చ నాయకులు కావడి రవీంద్ర,దేరంగుల నారాయణ, చావడి.కిట్టన్న,రవికుమార్,ప్రభాకర,యండి.మస్తాన్ వెంకటరమణ, పద్మనాభ, ఆటో నారాయణ,దాసు,రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికలలో విశ్వం కళాశాల విద్యార్థుల ప్రతిభ



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజ నీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం ఈసిఈ మరియు మెకానికల్ విద్యార్థులకు శుక్రవారం చెన్నైకి చెందిన యమహా మ్యూజిక్ ఇండియా మరియు బెంగుళూరుకు చెందిన ఆశీర్వాద్ పైప్స్ కంపెనీతో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. ముందుగా యమహా కంపెనీ హెచ్ఆర్ కార్తీవన్ మరియు ఆశీర్వాద్ పైప్స్ హెచ్ ఆర్ ఆండ్రూస్ విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు.అనంతరం యమహా కంపెనీ హెచ్ఆర్ కార్తీవన్ ఈసిఈ విద్యరులకు టెక్నికల్ రౌండ్ నిర్వహించి 36 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.ఆశీర్వాద్ పైప్స్ హెచ్ఆర్ ఆండ్రూస్ మెకానికల్ విద్యార్థులకు టెక్నికల్ రౌండ్ నిర్వహించి 10 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.ఎంపికయిన విద్యార్థులు ట్రైనీ ఇంజనీరుగా పనిచేయాల్సి ఉంటుందని వారికి మూడు లక్షల యాభై వేల వరకు సంవత్సరానికి జీతం ఉంటుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో యమహా మ్యూజిక్ ఇండియా హెచ్ఆర్ కార్తీవన్,ఆశీర్వాద్ హెచ్ ఆర్ ఆండ్రూస్ కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణా రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,ఈసిఈ మరియు మెకానికల్ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

## చంద్రబాబు పాలనలో పనిచేయడం పూర్వజన్మ సుకృతం : కె కె చౌదరి



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజల సేవలలో నిరంతరం శ్రమించి పనిచేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి అన్నారు. తాను మొదటిసారిగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని బయినపల్లిలో పర్యటించగా అక్కడి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పురాతన సమస్యల పట్ల వెంటనే పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సేవలో పనిచేయడం తాను చేసుకున్న పుణ్య కార్యమని ఎప్పటికీ ముఖ్యమంత్రికి మంత్రి నారా లోకేష్ కు రుణపడి ఉంటానని అన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి ప్రభుత్వం ప్రజాసేవకు కట్టుబడి అద్భుతమైన పథకాలను అమలు చేయడంలో నిరంతరంగా పని చేస్తున్నదని అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం నిత్యం చక్కటి పథకాలను అమలు చేయడంలో తిరుగులేకుండా పోతున్నదని అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు బాద పడ్డారని రాష్ట్ర ప్రజలకు రుచి చూపించిందని ప్రస్తుతం సుపరిపాలనకు రాష్ట్ర ప్రజలు కంకణం కట్టారని అన్నారు. అందుకోసమే రానున్న రోజుల్లో మంచి పథకాలు అన్నిటిని అమలు చేసేందుకు ఉమ్మడి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన అన్నారు.

## మండల స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి



ౖల్వకోడూరు, మేజర్ న్యూస్ భారతీయ జనతాపార్టీ రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షతన మదనపల్లె పట్టణంలోని మండలాధ్యక్షుల సమావేశంలో రైల్వే కోడూరు నియోజకవర్గం 5 మండలాల అధ్యక్షులు రైల్వే కోడూరు సాయం శ్రీధర్, ఓబులవారిపల్లె ముక్కా రూపేష్ రెడ్డి, పుల్లంపేట కమలాపురం మనోహర్ రెడ్డి, పెనగలూరు కోనేటి రెడ్డి కృష్ణ రాయల్, చిట్వేలి పుల్లగంటి బాపూజీ, మండల ప్రతినిధులు వాకచర్ల సుబ్బారావు , పులపత్తూరు రామసుబ్బారెడ్డి , కంబాల శ్రీనివాసులు ,ఈటమార్పుపురం సుబ్రహ్మణ్యం ,తొంబరపు సుబ్బారాయుడు, జగదాబి కేశవ్ రాజు పాల్గొన్నారు.


## మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 36 అమలు చేయాలి : సీఐటీయూ



రాజంపేట ,మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 36 అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలు రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రవికుమార్ ఆధ్వర్యంలో పురపాలక కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా 10 నుండి 20 సంవత్సరాల వరకు పనిచేస్తున్న మునిసిపల్ ప్రాథమికులకు కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలని, వారికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, మున్సిపాలిటీలో పనులు పెంచాలని, చాలామంది కార్మికులు పిఎఫ్ జమ కాక ఇబ్బందులు పడుతున్నారని, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వి రమణ, ప్రసాద్, లక్ష్మిదేవి, ఎం. రమణ, యానాదయ్య, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి ఆశయ సాధనకు మహిళలు కృషి చేయాలి

- టిడిపి నాయకులు నాగూర్ వలి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : నేటితరం మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక బెంగళూరు బస్టాండ్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు నాయకులు గిరీష్. సుధాకర్, వేమయ్య, ప్రభాకర్, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,జెసిబి మధుసూదన్ రెడ్డి,తమ్మిశెట్టి రామకృష్ణ, బావజాన్, వెంకటేష్, పూజారి అంజి,టెంపర్ రాజేష్,వేల్పుల వెంకటేష్, కుమార్, అదెప్ప, రామసుబ్బయ్య తదితరులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ అగ్రవర్ణాలు ఆధిపత్యం చలాయిస్తున్న రోజుల్లో అనగారిణ వర్గాల మహిళ అభ్యున్నతి,వారిలో విద్యా చైతన్యం కొరకు విశేష సేవలు అందించారని కొనియాడారు.చిన్నవయసులోనే వివాహం చేసుకున్నప్పటికీ చదువుపై ఉన్న మక్కువతో తన భర్త జ్యోతిరావు పూలే వద్ద విద్యాబుద్ధులు నేర్చుకుని ఎంతో మంది మహిళలకు పంతులమ్మ అయారన్నారు.తద్వారా భారతదేశంలో మహిళ విద్య చైతన్యానికి శ్రీకారం చుట్టారన్నారు.సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించి రాష్ట్ర,దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## సావిత్రిబాయి పూలేకి ఘన నివాళులు



పుల్లంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా ఆంధ్ర ప్రదేశ్ మహిళాసమాఖ్య ఎన్ ఎఫ్ఐ డబ్ల్యూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో పుల్లంపేట మండలంలోని మండల కార్యదర్శి దుర్గ జిల్లా అధ్యక్షురాలు సరోజనమ్మ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలేకి పూలమాల వేసి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కట్టుబాట్లు,సంస్కృతీ సంప్రదా యాల పేరుతో మూఢత్వంతో స్త్రీల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప సామాజిక ఉద్యమనేత సావిత్రిబాయి పూలే అన్నారు. సామాజిక సంఘం సంస్కర్త సావిత్రబాయి పూలే 194 వ జయంతి మహిళలను చైతన్య వంతులను చేయడంలో భాగంగా 1936-48ప్రాంతం లోనే తన భర్త జ్యోతిరావు పూలేతో కలసి సత్యశోధన సమాజ్ నెలకొల్పి మహిళలకు పాఠ శాలలు ప్రారంభించి అన్ని కులాల మహిళలకు చదువు నేర్పించారన్నారు. సావిత్రిబాయి పూలే కుల వివక్ష,మహిళల అణచివేతకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరా డారన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించడం జరిగిందన్నారు. వితంతులకు రక్షణగా నిలిచారన్నారు.స్త్రీ స్వేచ్ఛా, స్వాతంత్ర్యా లకు ఎనలేని కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఆమె ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. గ్రామంలోని మహిళలు పెద్ద స్థాయిలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

### ప్రకటన

కడప జిల్లా ఖాజీపేట మండలం ముత్తులూ రుపాడు అరుంధతివాడ గ్రామం లో వెలసిన శ్రీ రామాలయంను దేవాదాయచట్టం 30/87ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు కడప లోని కడప జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రకటన

కడప జిల్లా చక్రాయపేట మండలం నెరుసుపల్లి గ్రామం సోత్రియం కొండప్పగారిపల్లి లో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ను దేవాదాయచట్టం 30/87ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు కడప లోని కడప జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బలీయమైన శక్తిగా భారత్

## - ఏపీలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం
## - మాజీ సీఎం,బీజేపీ జాతీయ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం బలీయమైన శక్తిగా ఎదుగుతోందని, సంస్థాగత ఎన్నికల్లో బీజేపీ కలిసికట్టుగా ఏకాభిప్రాయంతో ముందుకెళ్ళాలని బిజెపి జాతీయ నాయకులు మరియు మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక సొసైటీ కాలనీ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి కూటమిలో ఉన్నామని కావున కూటమి ధర్మం ప్రకారం కలిసి వెళ్లాల్సి ఉందన్నారు. జాతీయ జనతా పార్టీ దేశంలోనే అతి పెద్ద పార్టీ అని గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్దఎత్తున జరిగిందన్నారు.బిజెపి పాలన చూసిన అనంతరం పెద్ద ఎత్తున ప్రజలు ఆకర్షితులవుతున్నారని గుర్తుచేశారు.దేశం కొన్ని రాష్ట్రాల్లో బిజెపి స్వతంత్రంగాను మరికొన్ని చోట్ల కూటమి ప్రభుత్వాలలోనూ అధికారంలో ఉందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి తో వెళ్తున్నామని కూటమి ధర్మాన్ని పాటించా లన్నారు. 75 ఏళ్ల ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రజలకు మేలు చేసే అనేక కార్యక్రమాలను బిజెపి అమలు చేస్తోందన్నారు.బిజెపికి ఐదేళ్లు ఎంతో సంక్లిష్టమైనవని ఇందులో ముఖ్యంగా దేశవ్యాప్తంగా జనగణన జరగాల్సి ఉన్నదని, ఏవిధంగా పార్లమెంటు అసెంబ్లీ పునర్విభజన జరగాల్సి ఉందని,పార్లమెంటులో మహిళా బిల్లు ఆమోదం జరగాల్సి ఉందని,క్రమంలో జిమిలి ఎన్నికలు జరగాల్సి ఉందని గుర్తు చేశారు.ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేసిన అనంతరం పరిస్థితులు చాలా క్లిష్టంగా ఉంటాయన్నారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని అన్ని రాష్ట్రాలు ప్రాంతాలు భాషలు సంస్కృతిని కలుపబోయే ప్రయత్నం చేస్తూ సబ్ కా సాత్,సబ్ కా వికాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ఎంతో చరిత్ర సృష్టించిందన్నారు.ఇందులో భాగంగా పార్టీ సంస్థాగత ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా, అందరి భాగస్వామ్యంతో కలిసి కట్టుగా ఏకాభి ప్రాయంతో ముందుకు సాగుతామన్నారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,ఆర్.ఒ బ్రహ్మం,అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు అంకాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్,పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవి కుమార్, నాయకులు పూల నాగరాజు,గోపాల్ రెడ్డి,పచ్చి పాల వసంత కుమార్,జర్మన్ రాజు,రామిరెడ్డిగారిపల్లె రమణా రెడ్డి,భువనేశ్వరి సత్య,ఓసూరి కిరణ్ కుమార్,కోసూరి భవాని పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం




పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండల పరిధిలోని ఎం ఆర్ సి నందు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు జి. చక్రధర్ రాజు, డి.నాగ తిరుమలరావు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎస్టీయూ మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ అధ్యక్షత వహించారు.సమావేశ ప్రారంభంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యాధికారులు మాట్లాడుతూ మహిళ విద్య కొరకు పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి బాలిక పాఠశాల స్థాపించి అనేక మంది స్త్రీలకు విద్య నేర్పించారన్నారు. అంతే కాకుండా సమాజంలో నెలకొన్న సాంఘిక దురాచారాలను మూఢనమ్మకాలను దూరం చేశారన్నారు. స్త్రీలు విద్యనభ్యసిస్తేనే కుటుంబం సమాజం దేశం బాగుంటాయని వారు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సీనియర్ మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బుదారపు నరేంద్రనాథ్,జిల్లా కౌన్సిలర్ ఎం. ప్రసాద్ రెడ్డి సంస్కృత పాఠశాల హెచ్ఎం వరదారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్,వి. సిద్దయ్య,ఆర్థిక కార్యదర్శి శివరాం ప్రసాద్, మండల ఎస్ టి యు నాయకులు గౌస్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయండి



పుల్లంపేట,మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలు కాకినాడలో ఈ నెల 5 6 7 8 తారీకులలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సివి రమణమూర్తి తెలిపారు. రాష్ట్ర మహాసభల ఆహ్వాన పత్రిక రిలీజ్ చేశారు. ఈ కరపత్రాలు విడుదలలో మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ రాజు తిరుమల రావు అలాగే అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి సాంబశివరావు ఎస్వీ రమణ మండల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి ఉపాధ్యాయులకు దిక్సూచిగా పనిచేస్తున్నసంఘము యుటిఎఫ్ అని అలాగే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రభుత్వ బడుల బలోపేతానికి యుటిఎఫ్ పనిచేస్తుందన్నారు.అలాగే మండల యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి ఎస్ వి రమణ మాట్లాడుతూ యుటిఎఫ్ ప్రభుత్వ విద్యారంగానికి ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషిని సమీక్షించుకొని రాబోయే 25 సంవత్సరాలు ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకోవటానికి ప్రభుత్వ బడల బలోపేతం కోసం ఈ స్వర్ణోత్సవ మహాసభలలో పలుకీలక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యూ ఎడ్యుకేషన్ పాలసీ పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరచటానికి ప్రాథమిక పాఠశాల మూసివేతకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేసే ప్రయోగాలను నిర్ణయాలను ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థి సంఘాలు మేధావులు ఎమ్మెల్సీ లతో చర్చించి నిర్ణయాలు చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అందుకోసం నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం జీవో 117 రద్దు చేసి ప్రాథమిక పాఠశాలను ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు కొనసాగించాలన్నారు. అలాగే సిపిఎస్ జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కే శంకరయ్య వరద రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రీబాయి పూలే



వీరబల్లి, మేజర్ న్యూస్బీ భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా టీచర్స్ డేగా జరుపుకుంటున్నాం. కానీ భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతులేని వివక్షలను ఎదుర్కొంటూ ఆడపిల్లల చదువుల కోసం పోరాడిన మహానుభావురాలు సావిత్రిబాయి పూలే. మహిళా సాధికారతకు నిలు వెత్తు రూపం సావిత్రిబాయి పూలే. సావిత్రీబాయి పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగాన్ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో 1831, జనవరి 3న జన్మించిన ఆమె మొదటి ఫెమినిస్ట్ గా.. మహారాష్ట్రలో సామాజిక సంస్కరణ ఉద్యమ కార్యకర్త. భారతదేశం లోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.

పిల్లలందరు చదువుకొవాలి అని జ్యోతి రావు పూలే.. సావిత్రి బాయి పూలే దంపతులు. అలా ఇద్దరు అణగారిని వర్గాల పిల్లలకు చదువుకోవాలని సావిత్రీబాయి పూలే ఆకాంక్షించేవారు. తొమ్మిదేళ్ల వయసులోనే 13 ఏళ్ల జ్యోతిబా పూలేను వివాహం చేసుకున్నారు. జ్యోతిరావ్కు పుస్తకాలు చదవటం అంటే ప్రాణం.ముఖ్యంగా సావిత్రిబాయి పూలే ఆడపిల్లల చదువుల కోసం చేసిన కృషి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. కేవలం పిల్లలకు పాఠాలు చెప్పటమే కాదు ఆడపిల్లలకు కష్టం వచ్చింది అంటే నేనున్నాననే వారు. అలా దంపతులు ఇద్దరు కలిసి మొదటి సారిగా భారతదేశంలో గర్ల్స్ స్కూల్ స్థాపించారు. ఈక్రమంలో సావిత్రిబాయి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. ఆమెను అంటరానివ్యకి గా చూసేవారు. రోడ్డుమీద వెళుతుంటే పేడ నీళ్లు కొట్టేవారు. కానీ ఆమె ఏమీ ప్రశ్నించేది కాదు. అస్సలు సమాధానం కూడా చెప్పేది కాదు. అలాగని ఆడపిల్లలకు చదువు చెప్పటం ఆపేది కాదు. తమ సంఘం నుంచి బహిష్కరణకు గురైనప్పటికీ ఆమె మాత్రం ఆడ పిల్లలు చదువుకునేందుకు బాటలు వేశారు. తన భర్తతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి ఆ తర్వాత అలాంటి 18 పాఠశాలలను స్థాపించి మన్నలను అందుకున్నారు. మొదటి బాలికల పాఠశాల కు కేవలం 9 మందే వచ్చేవారు. వారికే సావిత్రీబాయి పాఠాలు బోధించే వారు. ఆ బాలికలు చదువు మానేయ కుండా ఉండాలని వారికి సైఫండ్ పేరిట కొంత డబ్బు ఇచ్చేవారు. వారి సొంత డబ్బునే ఇచ్చే వారు. 18 ఏళ్ళ వయసు లోనే విద్యా ఉద్య మం చేపట్టిన మొదటి ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్ర సృష్టించారు. సమాజంలో ఎదురవుతున్న అవమా నాలను సైతం లెక్కచేయకుండా మహిళలతో పాటు బడుగు బలహీనవర్గాల కోసం పోరాటం చేశారు. మహిళా సేవా మండల్ ను స్థాపించి మహిళలను చైతన్య పరిచారు. వితంతువులకు వివాహాలు చేసేవారు. వారి కాళ్లమీద వారు నిలబడేలా చేసేవారు.: